


నేటి దినపత్రిక
సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబూబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
గురువారం | 18 | జనవరి | 2024 | పేజీలు : 12




# ఓరుగల్లు ఆడబిడ్డలుగా మహా జాతరను విజయవంతం చేస్తాం


- మేడారం జాతరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం
- అధికారులను పరిగెత్తించి పనులు పూర్తి చేస్తాం
- అభివృద్ధి పనుల నాణ్యతపై రాజీ పడేది లేదు
- కాంట్రాక్టర్లకు వంతె పాడే అధికారులపై కఠిన చర్యలు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క
- ప్రజాధనం దుర్వినియోగం కానివ్వం
- శాశ్వత పనుల నిర్వహణే లక్ష్యం
- రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ



ములుగు ప్రతినిధి/ తాడ్వాయి జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని, ఈ సౌకర్యాన్ని మేడారం జాతరకు వచ్చే మహిళలందరికి ఉచిత బస్సు సౌకర్యాన్ని వర్తింపజేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో మేడారం మహా జాతరపై అధికారులతో రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖతో కలిసి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ముందుగా మేడారం సమ్మక్క- సారలమ్మలకు మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు మిగతా 2లో..

# కొత్తకొండ వీరభద్రుని సన్నిధిలో కన్నుల పండుగగా త్రిశూల స్నానం

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- నేడు అగ్నిగుండాలు



భీమదేవరపల్లి, జనవరి 17( సూర్య మేజర్ న్యూస్): తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి సన్నిధిలో త్రిశూల స్నానఘట్టం వేడుకలు వేలాది భక్తులను ఆకట్టుకున్నాయి. బుధవారం స్వామి వారి సన్నిధిలో యాగ్నికుల తాటికొండ వినయ్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రాతకాల సమయాన గణపతి పూజ, నిత్యనిధి, నిత్యోపాసన నిర్వహించారు. అనంతరం అష్టభైరవార్చన నిర్వహించి, యాగశాలలో పూర్ణాహుతి కలశ

మిగతా 13లో..

## గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



13 లో

## ఓరుగల్లు ఆడబిడ్డలుగా మహా జాతరను

# విజయవంతం చేస్తాం

మొదటి పేజీ తరువాయి..

అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆసియా ఖండంలో అతిపెద్ద జాతర అయిన మేడారం జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం ఏర్పడిన పదిరోజుల్లోనే రూ.75కోట్ల నిధులు మంజూరీ చేసి భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని,ఈ పనుల విషయంలో నాణ్యతపై రాజీపడేది లేదని అన్నారు. మేడారం ప్రాంతంలో వరదల కారణంగా భారీ నష్టం వాటిల్లిందని, వాటి కోసం మేడారం నిధులతో అభివృద్ధి పనులు జరుపుతున్నామని అన్నారు. సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పనుల కోసం రూ.75కోట్లను విడుదల చేయగా టెండర్ల ద్వారా పనులు చేపట్టినట్లు తెలిపారు. మరిన్ని నిధుల కోసం ప్రభుత్వాన్ని కోరగా రూ.35కోట్లను మంజూరీ చేశారని అన్నారు. భిన్నాభిప్రాయాలు లేకుండా అందరు సహకరించి జాతరను విజయవంతం చేయాలని అన్నారు. శాశ్వత పనులను జరిపించేందుకు ప్రభుత్వం ధృఢ నిశ్చయంతో ఉందని అన్నారు. అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటించేలా అధికారులు చూడాలని అన్నారు. కాంట్రాక్టర్లకు వంత పాడే అధికారులపై చర్యలు చేపడుతామనిమ మంత్రులు హెచ్చరించారు. శాశ్వత పనుల నిర్వహణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొనసాగుతుందని, రాబోయే జాతరలో మరిన్ని నిధులు కేటాయించి మేడారంను అభివృద్ధి చేస్తామని అన్నారు.







భక్తుల కొంగు బంగారంగా విరజిల్లుతున్న మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరను వరంగల్ ఉమ్మడి జిల్లా ఆడబిడ్డలుగా మంత్రి సురేఖతో పాటు తాను దిగ్విజయం చేసేందుకు కృషి చేస్తామని సీతక్క అన్నారు. కేంద్ర ప్రభుత్వం మేడారం మహా జాతరకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మంత్రిగా కొనసాగుతున్న కిషన్రెడ్డి జాతీయ హోదా కోసం కృషి చేయాలని అన్నారు. మహా జాతర అంటే ఎన్ని సౌకర్యాలు కల్పించినా అక్కడక్కడా చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని, వాటిని తన దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 2014 మేడారం మహా జాతరలో సమ్మక్క–సారలమ్మలు గద్దెనెక్కిన రోజు, తెలంగాణ బిల్లు రాజ్యసభలో ఆమోదం అయిన రోజు ఒక్కటే అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కూడా తల్లుల దీవెనలతోనే ఏర్పడిందని, సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో జరిగే మహా జాతరకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సీతక్క పేర్కొన్నారు.

### ఓరుగల్లు ఆడబిడ్డలుగా జాతరను విజయవంతం చేస్తాం

రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా వచ్చిన మేడారం మహా జాతర వరంగల్ ఆడబిడ్డలుగా, మంత్రులుగా కొనసాగుతున్న తమ అదృష్టంఅని , జాతరను విజయవంతం చేసేందుకు సమ్మక్క–సారలమ్మల స్ఫూర్తితో మంత్రి సీతక్కతో కలిసి పని చేస్తామని రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. భక్తుల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులన్నింటిని 100 శాతం మేరా



నెలాఖరు వరకు పూర్తి చేస్తామని అన్నారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడేది లేదని, ప్రజాదనం దుర్వినియోగం కాకుండా చూస్తూ అధికారుల వెంట పడి పరిగెత్తించి పనులు పూర్తి చేయిస్తామని అన్నారు. దేవాలయ శాఖ నుండి రూ. 1కోటి 50లక్షలతో పూజారుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతిసే విధంగా విమర్శలు చేయడం బావ్యం కాదని అన్నారు. ప్రతిపక్షాలకు విమర్శించే హక్కు లేదని, సలహాలు, సూచనలు అందించి జాతర విజయవంతానికి సహకరించాలని అన్నారు. గత ప్రభుత్వ హయంలో యాదాద్రి దేవాలయంలో అభివృద్ధి పేరిట మూల విరాట్ను కదిలించి యాదాద్రిని నిర్మించారని, అది శాస్త్రీయ పరంగా తప్పిదమని కొండా సురేఖ అన్నారు. గిరిజన జాతరలో పూజారుల పాత్ర కీలకమని, వారి కోసం ప్రభుత్వం 10గదులతో అతిథి గృహ నిర్మాణం చేపడుతుందని, వచ్చే మిని జాతర నాటికి అతిథి గృహాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి సురేఖ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరిష్ , అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ఐ,టిడిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) పి శ్రీజ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ దేవాదాయ శాఖ కమిషనర్, డిఎంహెచ్వో అప్పయ్య, డిపిఓ వెంకయ్య, పూజార్ల సంఘం అధ్యక్షులు జగ్గారావు,ఈఓ రాజేంద్రం వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



---

## కేంద్ర మంత్రికి పెన్సిల్ ఆర్ట్ ఫొటో అందించిన ఆదర్శ విద్యార్థి

### హర్యానాలో ఐఐఎస్ఎఫ్-2023 లో పాల్గొన్న ఆదర్శ విద్యార్థి

కాటారం జనవరి 17, మేజర్ సూర్య న్యూస్: హర్యానాలోని ఫరీదాబాద్ లో ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ (ఐఐఎస్ ఎఫ్) 2023 ప్రారంభోత్సవంలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కు బుధవారం కాటారం ఆదర్శ హైస్కూల్ విద్యార్థి అద్నాన్ పెన్సిల్ తో మంత్రి చిత్రాన్ని గిసి ఆయనకు అందజేశారు.

దీంతో మంత్రముగ్ధులైన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ విద్యార్థి అద్నాన్ ను, గైడ్ టీచర్ మడక మధులను ప్రత్యేకంగా అభినందించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంతో పాటు చిత్రలేఖనంలో రాణించాలని విద్యార్థిని ఆశీర్వదించారు.

జనవరి 17 నుండి 21 వరకు హర్యానాలో జరుగుతున్న ఐఐఎస్ఎఫ్-2023 లో ఆదర్శ హై స్కూల్ విద్యార్థి అద్నాన్, గైడ్ టీచర్ మధు , జిల్లాకు చెందిన మరో నలుగురు విద్యార్థులతో కలిసి పాల్గొంటున్నారు. జిల్లాకు చెందిన విద్యార్థి అద్నాన్ ప్రతిష్టాత్మకమైన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ లో పాల్గొనడంతో పాటు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అభినందనలు పొందడం పట్ల డీఈఓ రాంకుమార్, జిల్లా సైన్స్ ఆఫీసర్ బర్ల స్వామి, ఎంఈఓ దేవా నాయక్, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు.



# పాఖాలకు గోదావరి జలాలు భూటాకమా...?

**నర్సంపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రెస్ మీట్‌లో**

**నర్సంపేట నియోజకవర్గ రైతులందరు యాసంగి పంట కోసం గోదావరి జలాల రాక కోసం ఎదురుచూస్తున్నారు**




ఖానాపురం, జనవరి (17)మేజర్ న్యూస్ : గత ప్రభుత్వం నియోజకవర్గంలో మూడు, నాలుగు సంవత్సరాలుగా ఇరిగేషన్ సర్క్యూట్ ప్లాన్ ప్రాకారం గోదావరి జలాలను తీసుకువచ్చి రెండు పంటలకు నీరందించాం. ప్రత్యేకమైన ఏజన్సీని పెట్టుకొని సమగ్రమైన ప్రణాళిక ద్వారా సాగుకు గోదావరి నీళ్లను తీసుకువచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో లాగా రైతులకు సాగు నీళ్లు వస్తాయా? రావా? అని రైతులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు ఒక్కసారైనా అధికారులతో సమీక్షించారా?.. గతంలో పూడుకుపోయిన కాలువలకు పూడిక తీసి సమృద్ధిగా నీళ్లు కాలువల ద్వారా పారించాం. నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సరిపోను నీళ్లు అందించింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఏనాడు నీళ్లు రావటం లేదని అడిగిన దాఖలాలు లేవు. పాఖాల గోదావరి జలాల ప్రాజెక్టు బూటకమన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈరోజు దేనిని బేస్ చేసుకుని తైబంది ఇస్తామని అంటున్నారో స్థానిక ఎమ్మెల్యే గారు చెప్పాలి. ప్రాజెక్టుల్లో నీటి నిలువలు ఉన్నప్పటికి, ఇప్పుడు ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీళ్లు ఎందుకు రావటంలేదో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలి. ఎమ్మెల్యే గారు సమీక్షించి, 100 శాతం తైబంది కరారు చేసి, నార్లు పోసిన తర్వాత విష ప్రచారం చేస్తున్నారు. అసలు ఎన్ని ప్రాజక్టులు ఉన్నాయో కూడా ఈ కాంగ్రెస్ నాయకులకు తెలియదు నియోజకవర్గంలో డీబీఎం 38, 40, 48 ద్వారా 50 వేల ఎకరాల పై చీలుకు పంటలు సాగులో ఉండేవి ఈ రోజు ఆ కాలువల ద్వారా నీరు ఎందుకు రావటం లేదు బోర్లు, బావులు ఉన్న రైతులు కాలువ ద్వారా వచ్చే నీళ్లు వాడొద్దని అంటున్నారు ఎందుకు?. పాఖాలకు నీళ్లు తీసుకువస్తే కాళ్లు కడిగి నెత్తిన చల్లుకుంటామన్న నాయకులు ఈరోజు ఎక్కడికి వెళ్లారు? నర్సంపేట నియోజకవర్గ ఇరిగేషన్ అధికారే నీళ్లు రావని, పంటలు వేసుకోవద్దనీ ప్రకటన ఇచ్చారు స్థానిక ఎమ్మెల్యే తక్షణమే నియోజకవర్గ సాగునీటి పై ఇరిగేషన్, రెవెన్యూ అధకారులతో సమీక్ష నిర్వహించాలి కాంగ్రెస్ నాయకులు విడుదల చేస్ ప్రకటనలు, అధికారులు చెప్పే మాటలతో రైతులు అయోమయంలో ఉన్నారు. తైబంది నిర్ణయించిన అధికారులు తక్షణమే స్పందించి, బాధ్యత వహించి రైతులకు సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా తెలిపారు.

# క్రీడలతో దేహదారుఢ్యం మానసిక ప్రశాంతత



## యువత క్రీడ పట్ల మక్కువ చూపించాలి

## పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్

ఆత్మకూర్ జనవరి 17, (సూర్య న్యూస్): యువత క్రీడల పట్ల మక్కువ చూపించినట్లయితే దేహదారుఢ్యం తో పాటు మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని ఆత్మకూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు.బుధవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో ఎరుకొండ రవిందర్ గౌడ్ తల్లిదండ్రులు కీ.శే.ఎరుకొండ వెంకటమ్మ-రాములు సోదరుడు ఎరుకొండ సాంబయ్య ల జ్ఞాపకార్థంతో ఆత్మకూరు గ్రామ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆత్మకూర్ గ్రామానికి చెందిన క్రీడాకారులు పెద్ద ఎత్తున పోటీలలో పాల్గొన్నారు.మొదటి బహుమతి జట్టుకు రూ.2000,ద్వితీయ బహుమతి జట్టుకు రూ.1000,తృతీయ బహుమతి అందించారు.ఈ సందర్భంగా ఎరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ యువతకు క్రీడలు ఉల్లాసాన్ని,ప్రశాంతతను ఇస్తాయని తెలిపారు.క్రీడలతో స్నేహభావం పెంపొందుతాయన్నారు.క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. పట్టుదలతో ప్రయత్నిస్తే క్రీడల్లో రాణించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు,కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి,మైనార్టీ అధ్యక్షులు ఎం.డి.ఖాజా,ప్రచార కార్యదర్శి కాదబోయిన రమేష్,జిల్లా ఓ.బి.సి.కో ఆర్డినేటర్ చిమ్మని దేవరాజు,ప్రధాన కార్యదర్శి అలవాల రవి,యువత తదితరులు పాల్గొన్నారు.





### అగ్రంపాడు జాతరలో విఐపి దర్శనాల కోసం

# స్టీల్ రేలింగ్ ఏర్పాట్లకు కృషి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి**

ఆత్మకూర్ జనవరి 17, (సూర్య న్యూస్): అగ్రంపహాడ్ సమ్మక సారక్క వనదేవతలను విఐపిల దర్శనం కోసం స్టీల్ రేలింగ్ ఏర్పాట్లకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ,మర్రి రెడ్డి అన్నారు. బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు సమ్మక సారలక్క వనదేవత జాతరకు విచ్చేసే భక్తుల వీఐపీ దర్శనం కోసం స్టీల్ రేలింగ్ ఏర్పాటుకు అయ్యే ఖర్చు మొత్తంకు ముందుకు వచ్చిన దాత కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి తన సొంత ఖర్చులతోటి ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర ఈవో శేషగిరి, ఎఇ ,డిఇ ,చౌళ్ళపల్లి సర్పంచ్ రవీందర్ శ్రీనువాస్ రెడ్డి,నరసింహ రెడ్డి ,గీసుకొండ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ గీసుకొండ ప్రధాన కార్యదర్శి కూసంరమేష్ కొమ్ము శ్రీకాంత్ గీసుకొండ మండల యూత్ అధ్యక్షుడు ఆకుల రుద్రప్రసాద్ మండల యూత్ నాయకులు మర్రి క్రాంతి,మనుగొండ గ్రామపార్టీ అధ్యక్షులు కందికొండ,రాజు, మాజీ సర్పంచ్ కనకయ్య,మదాసి రాంబాబు,మర్రి చేరాలు,బొందాలు, రాజ్ కుమార్,యెంబాడి పరమేష్, యెంబాడి మహేందర్,తోట కమలాకర్,కోర్నెల్ యూత్ నాయకులు పవన్,అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి జాతర

### స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో భారీ ఊరేగింపు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని లింగగిరి గ్రామంలోని గుట్ట పై జరిగిన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి జాతర మంగళవారం రాత్రితో అత్యంత వైభోపేతంగా ముగిసింది. ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శన చార్యులు స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం రాత్రి స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో భారీ ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రథం ముందు నీళ్లు చల్లుతూ కొబ్బరికాయలను కొట్టి తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం ఉత్సవ విగ్రహాలను గుట్టపై ఉన్న ఆలయంలోకి తిరిగి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సిఐ హత్తిరాం, చెన్నారావుపేట ఎస్ఐ పస్తం శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్, ఉప సర్పంచ్ బూరుగు రాజశేఖర్, మల్లం సాగర్, చీకటి వెంకటేశ్వర్లు, చీకటి చిన్న రాజు, పెద్దరాజు, మెడబోయిన కుమార్, రాకం వేణు, తాడెం ప్రభాకర్, అనుముల రవి, ఓరుగంటి నర్సింగరావు, అనుముల అశోక్, మల్లం వేణు, పులి ఐలయ్య, శోభన్, మైదం



చిరంజీవి, సాదబోయిన రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాం ప్రసాద్, కారోబార్ దాసరి రమేష్, ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కుక్క కాటుతో వ్యక్తికి తీవ్ర గాయాలు

### ఉప్పరపల్లిలో చోటు చేసుకున్న సంఘటన



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): కుక్క కాటుతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన కుక్కల కట్టయ్య పొలానికి సాగునీరు పెట్టడానికి వెళుతున్న క్రమంలో వీధి కుక్క ఎగబడి కట్టయ్య మూతిని తీవ్రంగా కొరికింది. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికులు తీసుకెళ్లారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువైందని వారానికి పదిమందికి పైగా కుక్కలు కరుస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకులు, సంబంధిత అధికారులు కుక్కల బెడద లేకుండా నియంత్రించాలని కోరుతున్నారు.

## మంజూరైన పనులను కొనసాగించండి

### సర్పంచ్ ప్రభాకర్

మరిపెడ,జనవరి 17,మేజర్ న్యూస్ (సూర్య):గత ప్రభుత్వ హయాంలో మంజూరైన నిర్మాణ పనులను కొనసాగించాలని, ప్రజా అవసరాల దృష్ట్యా టెండర్లు ఆహ్వానించాలని మరిపెడ మండలం ఉల్లేపల్లి సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ కోరారు.ఈ మేరకు ఆయన బుధవారం మరిపెడ ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డా. రాంచంద్రు నాయక్ కు వినతి పత్రం అందజేశారు.ఉల్లేపల్లి, మున్నెగూడెం, జయ్యారం మరియు తట్టుపల్లి గ్రామాల ప్రజల చిరకాల స్వప్నమైన ఆకేరు వాగు పైన హై లెవెల్ బ్రిడ్జినీ గత ప్రభుత్వం రూ.15 కోట్లతో మంజూరు చేసిందని, అదే విధంగా ఉల్లేపల్లి నుంచి బోడతండా వరకు రూ.2కోట్లతో బీటీ రోడ్డు మంజూరులు చేశారన్నారు. అయితే ఎన్నికల కోడ్ రావటంతో పనులు నిలిచి పోయాయని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి పనులు ప్రారంభించాలని వినతిలో కోరారు.

## రైల్వే కన్సల్ టేటివ్ కమిటీ సభ్యుడిగా సంగెం శంకర్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నెక్కొండ రైల్వే స్టేషన్ కన్సల్ టేటివ్ కమిటీ సభ్యుడిగా మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సంగెం శంకర్ ను నియమించినట్లు సికింద్రాబాద్ డివిజన్ అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ఐఎస్ఆర్ మూర్తి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బిజెపి జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ఐ శ్రీనివాస్‌ను కలిసిన బిజెపి నాయకులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన చెన్నారావుపేట ఎస్సై పస్తం శ్రీనివాస్ ను బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శ్రీనివాస్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సంగెం శంకర్, మండల ఉపాధ్యక్షులు కొండ్లే లక్ష్మి నరసయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మామిడాల రమేష్, బిజెపి నాయకులు గుగులోతు అమృనాయక్, గిరిజన మోర్చా అధ్యక్షులు లచ్చనాయక్, తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుల ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం

### తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కమిటీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొందిన ఎండీ సాజిద్

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య) ఉర్దూ జర్నలిస్టుల తమ సమస్యలను పరిష్కరించడానికి ఐక్యతగా ఉండి సాధించుకోవాలని తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎ మాజీద్ పిలుపునిచ్చారు. హనుమకొండ ములుగు రోడ్ లోని ముస్లిం కమిటీ సెంటర్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉర్దూ జర్నలిస్టు సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అధ్యక్షతన జరిగిన సమావేశంలో మజీద్ మాట్లాడుతూ జర్నలిస్టులకు రావాల్సిన అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్లు ఆరోగ్య భద్రత కార్డు లు ఇప్పిచ్చేందుకు ప్రభుత్వంతో యూనియన్ తరపున పోరాడి సాదించుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నూతన కమిటీని ఎలక్షన్ పెట్టడం జరిగింది అందులో హోరాహోరీ పోటీలో అధ్యక్షుడుగా ఎండి సాజిద్ పాషా ప్రధాన కార్యదర్శిగా ఎం ఎ నయీమ్ కోశాధికారిగా ఎండి అమీర్ ఎన్నికయ్యారు. వారితోపాటు సలహాదారులుగా వహీద్ గుల్షాన్ ఎస్ ఏం సయీద్, ఇస్మాయిల్ జబి, లతోపాటు కార్యవర్గానికి ఎన్నుకున్నారు ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అహమ్మద్ జిలాని, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి అంజాత్ అలీ, ఉప కార్యదర్శి ఫారూక్ అలీ, ఉప కార్యదర్శి సయ్యద్ మాజీ హుసేని ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అన్ని ఉర్దూ జర్నలిస్టులు పాల్గొనడం జరిగింది.



## దశదినకర్మకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు



దేవరుప్పుల జనవరి 17 (మేజర్ న్యూస్ సూర్య): దేవరుప్పుల మండలం కడవెండి గ్రామ ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి తండ్రి దుబ్బాక వెంకట్ రెడ్డి దశదినకర్మ బుధవారం వారి స్వగృహము నందు నిర్వహించగా ఆ కార్యక్రమానికి హాజరై వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్ సర్పంచ్ లు పోతిరెడ్డి బెట్లీనారెడ్డి లీనారెడ్డి ఉప సర్పంచ్ కాశబోయిన నగేష్ మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి మూఢశంకర్ వంగ పద్మ వెంకటేశ్వర్లు ఎంపీటీసీలు గౌడుగు సుజాత మల్లికార్జున్ బానోతు యాకు నాయక్ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కార్పోతుల బిక్షపతి పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్ పిఎసిఎస్ డైరెక్టర్ కుతాటి నరసింహులు ఎర్రం రెడ్డి సంజీవరెడ్డి పోతిరెడ్డి అంజిరెడ్డి ఏరువా రైఫిల్ రెడ్డి మందడి వెంకట్ రెడ్డి పాముకుంట్ల శ్రీనివాస్ జిట్టి కొమురయ్య మునగాల లక్ష్మీనారాయణ బాషిపాక కుమార్ బాషిపాక సోమయ్య మైనాల బక్కాజి కోల యాదయ్య మాజీ సర్పంచులు పడమటింటి కొమరయ్య జరుపుల బాలు నాయక్ రంపిసు శ్రను పెద్ది రవీందర్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన కాంగ్రేస్ నాయకులు



మహాదేవపూర్,జనవరి1 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ ఎస్ ఐ కే. ప్రసాద్ ఇటీవల భాద్యతలు స్వేకరించగా బుధవారం నాడు ఆయనను మండల కాంగ్రేస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు,ఎస్ ఐ కే. ప్రసాద్ ను కలిసినవారిలో తన్నీరు రాఘవేంద్ర,చిటికెసి చక్రధర్.తడుకల జగదీష్. పెండ్యాల సునీల్, కడార్ల నాగరాజు, గోల్కొండ ప్రణయ్, నెన్నెల గట్టయ్య, లు వున్నారు,

# నడక ఆరోగ్యానికి ఎంతో మేలు

## డయాబెటిస్ హై బిపి ఉన్నవారికి మేలు కలుగుతున్నట్లు పరిశోధనలో వెల్లడైనట్లు సమాచారం

మలహర్ రావు, జనవరి 17, మేజర్ న్యూస్, (సూర్య): మీకు హిపోక్రాట్స్ తెలుసా? ఆయన ఇప్పటి వాడు కాదట క్రీస్తు పూర్వం 460వ సంవత్సరానికి చెందిన వాడని అప్పట్లోనే వైద్య రంగ నిపుణుడిగా పేరుగాంచినట్లు పూర్వీకులు చెప్పుకుంటారు. అందుకే ఆయన్ను 'ఫాదర్ ఆఫ్ మెడిసిన్ 'అని పిలుస్తారు.ఇంతకీ అసలు విషయం ఏంటో తెలుసా...? ఏమీ లేదండీ...సదరు హిపోక్రాట్స్ అనే ఆయన వాకింగ్ గురించి ఓ కొటేషన్ చెప్పారు. అదేమిటంటే...వాకింగ్ ఈజ్ ఎ మ్యాన్స్ బెస్ట్ మెడిసిన్...అని ఆయన అన్నారట అవును,మీరు విన్నది నిజమే.ఈ క్రమంలోనే ప్రతి రోజూ కనీసం 15 నుంచి 30 నిమిషాల పాటు అయినా వాకింగ్ చేస్తే దాంతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని, ఆయన చెప్పారు.మరి అవేమిటో ఇప్పుడు తెలుసుకుందామా. వాకింగ్ రెగ్యులర్గా చేయడం వల్ల శరీరంలో ఎండార్ఫిన్లు అనబడే హార్మోన్లు విడుదలవుతాయని..ఇవి మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. ఒత్తిడి,ఆందోళన, డిప్రెషన్,కంగారు వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే వయస్సు మీద పడడం కారణంగా వచ్చే దెమెంతియా, అల్జీమర్స్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి అంటున్నారు నిపుణులు నిత్యం వాకింగ్ చేయడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుందని, అధ్యయనాలు చెబుతున్నాయి.కంటికి సంబంధించిన పలు నాడులు కాళ్లలో ఉంటాయి.అందుకనే కాళ్లతో వాకింగ్ చేయడం వల్ల కంటి ఆరోగ్యం కూడా మెరుగు పడుతుందట. నిత్యం వాకింగ్ చేస్తే కళ్లపై అధిక ఒత్తిడి తగ్గడంతోపాటు గ్లకోమా వంటి కంటి వ్యాధులు రాకుండా ఉంటాయట. నిత్యం రన్నింగ్ చేస్తే ఎలాంటి లాభాలు కలుగుతాయో అదేలాంటి బెనిఫిట్స్ వాకింగ్ చేయడం వల్ల కూడా కలుగుతాయని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చెబుతోంది.నిత్యం వాకింగ్ చేస్తే గుండె సమస్యలు,హార్ట్ ఎటాక్లు రావట.అలాగే హైబీపీ,కొలెస్ట్రాల్ తగ్గుతాయట.దీంతోపాటు శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుందట. వాకింగ్ చేయడం వల్ల శరీరం ఆక్సిజన్ను ఎక్కువగా గ్రహిస్తుంది. దీంతో అదే ఆక్సిజన్ రక్తంలో చేరి అది ఊపిరితిత్తులకు అందుతుంది.ఈ క్రమంలో సదరు ఆక్సిజన్ ఊపిరితిత్తుల్లో



ఉండే టాక్సిన్లు,విష,వ్యర్థ పదార్థాలను బయటకు పంపుతుంది.అలాగే ఇతర ఊపిరితిత్తుల సమస్యలు దూరమవుతాయి. డయాబెటిస్ ఉన్నవారు నిత్యం రన్నింగ్ కన్నా వాకింగ్ చేస్తేనే ఎంతో ప్రయోజనం కలుగుతుందట.6 నెలల పాటు వాకింగ్,రన్నింగ్ చేసిన కొందరు డయాబెటిస్ పేషెంట్లను సైంటిస్టులు పరిశీలించగా ఈ విషయం వెల్లడైంది. వాకింగ్ చేసిన వారిలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు బాగా అదుపులోకి వచ్చాయని సైంటిస్టులు గుర్తించారు. అందువల్ల రోజూ వాకింగ్ చేస్తే డయాబెటిస్ను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని వారు చెబుతున్నారు. నిత్యం కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే పెద్ద పేగు క్యాన్సర్ వచ్చే ముప్పు చాలా వరకు తగ్గుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.అలాగే జీర్ణప్రక్రియ మెరుగు పడుతుంది.మలబద్ధకం పోతుంది.విరేచనం రోజూ సాఫీగా అవుతుంది. నిత్యం 10వేల స్టెప్స్ (100 నిమిషాలు) పాటు వాకింగ్ చేస్తే అధిక బరువు త్వరగా తగ్గుతారని



పరిశోధనలు చెబుతున్నాయి.దీంతోపాటు కండరాలు దృఢంగా మారుతాయట నిత్యం వాకింగ్ చేయడం వల్ల కీళ్లు బాగా పనిచేస్తాయి.అవి అంత త్వరగా అరిగిపోవు. అలాగే ఎముకల్లో సాంద్రత పెరుగుతుంది. దీంతో ఫ్రాక్చర్లు,కీళ్ల నొప్పులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఇందుకు రోజూ కనీసం 30 నిమిషాల పాటు అయినా వాకింగ్ చేయాలి.ఇలా చేస్తే కీళ్ల నొప్పులు,వాపులు కూడా తగ్గుతాయి.బ్యాక్ పెయిన్తో సతమతమయ్యేవారికి వాకింగ్ చక్కని ఔషధం అనే చెప్పవచ్చు. ఇంపాక్ట్ వ్యాయామం కిందకు వాకింగ్ వస్తుంది.కనుక నడుంపై పెద్దగా ఒత్తిడి పడదు.దీనికి తోడు ఆ భాగంలో ఉండే ఒత్తిడి,నొప్పి కూడా పోతాయి.రక్త సరఫరా పెరిగి నొప్పి తగ్గుతుంది.కనుక వెన్ను నొప్పి ఉన్నవారు నిత్యం వాకింగ్ చేయడం మంచిది. నిత్యం వాకింగ్ చేయడం వల్ల ఎప్పుడూ డిప్రెషన్లో ఉండే వారు మంచి మూడ్కు వస్తారట. వారు హ్యాపీగా ఉంటారని పరిశోధనలు చెబుతున్నాయట కనుక నిత్యం వాకింగ్ చేయడం మంచిది. కనుక ఫ్రెండ్స్, వాకింగ్ చేయని వారు రేపటి నుండి వాకింగ్ మొదలు పెడతారు అని ఆశిద్దాం.

---

## భేదాభిప్రాయాలకు పోకుండా కలిసి పని చేస్తేనే పదవులు



### -ఎన్నికల కార్యాచరణపై కార్యకర్తలకు దిశా నిర్ధేశం

### -అక్రమ వ్యాపారం చేస్తే సహించేది లేదు

### - ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

మరిపెడ,జనవరి 17,మేజర్ న్యూస్ (సూర్య):రానున్న ఏడాది కాలంలో వరుస ఎన్నికలు ఉన్నాయని, కార్యకర్తలు నాయకులు అంతా కలిసి పని చేయాలని లేని పక్షంలో మార్పులు తప్పవని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ సూచించారు. బుధవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్సీ, ఎన్నికల నేపథ్యంలో చేపట్టాల్సిన కార్యాచరణపై కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి చివరి వరకు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వస్తోందని, అందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కార్యకర్తలు విశ్రాంతి లేకుండా ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పని చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మనం ఊహించిన దాని కన్నా ప్రజలు భారీ మెజార్టీ ఇచ్చారని, ఈ గెలుపు కేవలం ప్రజల గెలుపు అన్నారు.ఎవరు కూడా భేదాభిప్రాయాలకు పోకుండా ఉండాలని, గ్రామాల్లో వార్డుల్లో ఉన్న లీడర్లు సమన్వయం చేసుకుని, అంతా కలిసి ఏకతాటిపై నడవాలన్నారు. కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, కష్టంతో పాటుగా ప్రజల్లో గుర్తింపు ఉన్న వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు.పార్టీ కోసం పని చేయకుంటా కాలయాపన చేస్తే గుర్తింపు ఇవ్వమని హెచ్చరించారు.మండల స్థాయిలో మండల ఆధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి,మున్సిపాలిటీ పట్టణాధ్యక్షుడు తాజోద్దీన్, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి ఇందిరమ్మ కమీటిలకు ఇంచార్జిలుగా ఉంటారని వారు ఎల్లప్పుడు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని, లేని పక్షంలో ఫోన్ ద్వారా సమాచారం చేరవేయాలన్నారు.సీనియర్ నాయకులు ఇంచార్జిలు తప్పనిసరిగా పార్టీ పటిష్టత కోసం పని చేయాలని, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్నారు. అదే విధంగా బెల్లం, ఇసుక వంటి అక్రమ వ్యాపారాలు చేస్తే ఊరుకునేది లేదని, తనవారు చేసినా తప్పకుండా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణ ఎవరు చేసిన వెంటనే పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, జిల్లా మైనార్టీ నాయకులు అఫ్సర్, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, అజీజ్, నాయకులు కోట వెంకట్ రెడ్డి, ఐలమల్లు, గంగయ్య, సోమ్లాతండా సర్పంచ్ కృష్ణా,వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## గొర్రెల దొంగతనం

### ఒకరిపై కేసు నమోదు

మహాదేవపూర్. జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన పిడుగు కొమురయ్యకు చెందినరెండు గొర్రెలు అపహరించిన సంఘటనలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కే. ప్రసాద్ తెలిపారు.మహాదేవపూర్ గ్రామానికి చెందిన పిడుగు కొమురయ్య కు చెందిన రెండు గొర్రెలు కనపడ కుండా పోవడం తో కనబడకుండా పోయిన గొర్రెలను మహాదేవపూర్ గ్రామానికి చెందిన మటన్ షాపు అశోక్ వద్ద ఉన్నాయని గుర్తించారు. మటన్ షాప్ యజమానిని గొర్రెలు ఎక్కడివని అడుగగా తనకు మహాదేవపూర్ గ్రామానికి చెందిన బియ్యం ఓదెలు అమ్మినట్లు ఆయన దగ్గర కొన్నానని తెలుపగా వెంటనే పిడుగు కొమురయ్య స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బియ్యం ఓదెలు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కే. ప్రసాద్ తెలిపారు.

## నేడు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం

### ఎంపీడీవో ఈగల భారతి

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నేడు గురువారం మం డల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిటిసి సభ్యులకు, సర్పంచ్ లకు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఈగల భారతి బుధవారం తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాదావత్ విజేందర్ అధ్యక్షతన నేడు గురువారం ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుం దన్నారు. గ్రామస్థాయిలో 2024-25 సంవత్సరానికి గాను గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్, బ్లాక్ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేయుట గురించి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. కావున ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిసా




## డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్

మరిపెడ,జనవరి 17,మేజర్ న్యూస్ (సూర్య): మారుమూల ప్రాంతాలలో పనిచేస్తూ, ప్రభుత్వానికి,ప్రజలకు వారదులుగా నిలుస్తున్న గ్రామీణ విలేఖరుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ హామీ ఇచ్చారు.మరిపెడ పట్టణ కేంద్రంలో బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం అనంతరం టియూడబ్ల్యూజే(ఐ జేయూ)మండల కమిటీ ఆధ్వర్యంలో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ కు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టాలని,మరిపెడలో ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం స్థలం ఇప్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార దిశలో విలేఖరుల సేవలు వెలకట్టలేనివని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విలేఖరుల పాత్ర కీలకమన్నారు.ఆర్థిక భారంతో సతమత మవుతున్న రిపోర్టర్ల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇందిరమ్మ పథకంలో గృహాలు వచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐజేయూ మరిపెడ మండల అధ్యక్షుడు సత్తార్ పాష,ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్, కోశాధికారి పర్వతం చంద్రశేఖర్,శ్రీనివాస్,జిన్నా లచ్చయ్య,పూసపాటి వేణు, పోతుల గోవర్ధన్, రాంపల్లి వీరాంజీ,అక్తర్ పాషా,రేఖ అశోక్,నాగరాజు,గంధసిరి ఉప్పలయ్య, చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డీడీవోలకు అవగాహన సదస్సు

### జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య



జనగామ ప్రతినిధి జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోని డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులకు ఆదాయ పన్ను శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్లోని ఆడిటోరియంలో ఫ్రీ-ఛీట ఫైలింగ్, టాక్స్ చెల్లింపులు, తగ్గింపుపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, తెలిపారు.అవగాహన సదస్సుకు అన్ని శాఖల డీడీవోలతో పాటు ట్రెజరరీ, ఆడిట్ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.

## యాదవ సంఘం గ్రామ శాఖ కమిటీ ఎన్నిక



మహాదేవపూర్. జనవరి 17. మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని రాపల్లి కోట గ్రామంలో యాదవ సంఘం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా పంచిక మల్లేష్ యాదవ్ ను ఎన్నుకున్నారు,యాదవ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు కాట్రేవుల లచ్చయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షుడు కాటవేన రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా పంచిక మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా కల్ల గట్టయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా జాగరి చిన్న రాజయ్య, కార్యదర్శి అనుముల రవి, కోశాధికారి కాట్రేవుల దేవేందర్, కార్యవర్గ సభ్యులు, మళ్లీవేన బాణేష్, కత్తెరసాల, బట్టి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అధికారులు పారదర్శకంగా ఉండాలి

### -ఎంపిపి గుగులోత్ పద్మావతి రవినాయక్

### -మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ కార్యక్రమం




కురవి జనవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): అధికారులు పారదర్శకంగా ఉండాలని ఎంపిపి గుగులోత్ పద్మావతి రవినాయక్ అన్నారు. బుధవారం కురవి ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ (ప్రజా వేదిక) సమీక్ష సమావేశాన్ని ఎంపిపి గుగులోత్ పద్మావతి రవినాయక్ ప్రారంభించారు .ఈ సమావేశం మూడు రోజుల పాటు నిర్వహించనుండగా మొత్తం 48 గ్రామాల్లో జరిగిన ఎన్ ఆర్ ఇజిఎస్ పనుల పురోగతి, పని విధానాలు తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో తనిఖీ అధికారి జిల్లా ఏపిడి శాంత కుమారి,కురవి ఎంపీడీఓ సరస్వతి, మరిపెడ ఎంపీడీఓ ధన్ సింగ్,కురవి ఏపిఓ యాకాంబ్రం,పి ఆర్ ఏఇశ్రీనివాస్, ఇసి ,టిఏ లు,కార్యదర్శులు,ఎఫ్ ఏలు,ఇతర డి ఆర్ డి ఏ తనిఖీ అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### కర్కపల్లిలో విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర



గణపురం,జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కర్కపల్లి సర్పంచ్ పొట్ల నగేష్ అన్నారు. మండలంలోని కర్కపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పొట్ల నగేష్ అధ్యక్ష తన నిర్వహించగా మండలంలోని బ్యాంకు నిర్వాహకులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉద్దేశించిన కార్యక్రమం విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర అని వారి పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం పేదల కొసం అందిస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందే విధంగా అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని వారు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ ఓ మధు సూదన్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ క్రాంతి కుమార్ ,ఏఎన్ఎం పార్వతి,పంచాయతీ కార్యదర్శి శ్రావణి,నాయకులు పొట్ల కిష్టయ్య, పోట్ల సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## దీపా దాస్ మున్షి ని కలిసిన టీపీసీసీ సభ్యులు దస్రూ నాయక్


### రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి ఇవ్వాలని వినతి

### ఆదివాసి గిరిజనుల సమావేశానికి హాజరైన దస్రూ నాయక్



కేసముద్రం, జనవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్ తను గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పురోభివృద్ధి కోసం కృషి అహర్నిశలు శ్రమిస్తున్నానని,తనకు రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవి లేదా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దీప దాస్ మున్షిని కలిసి వినతిపత్రం అందజేశారు. జనవరి 17వ తేదీన హైదరాబాదులోని గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజనుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు గుగులోతు దస్రూ నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రను జయప్రదం చేయడం కొరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు విద్యావంతులు ప్రతి ఒక్కరూ యాత్రలో పాల్గొని రాహుల్ గాంధీ కి మద్దతు తెలపాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ స్థా నాలను అధికంగా గెలిపించుకొని ఈ దేశానికి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని దస్రూ నాయక్ కోరారు.ఈ సందర్భంగా దస్రూ నాయక్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీప దాస్ మున్షిని కలిసి,వారిని సన్మానించి, గత 30 సంవత్సరాలుగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ పార్టీ ఆదేశాల మేరకు క్రమశిక్షణతో పార్టీకి కట్టుబడి పని చేస్తున్నానని,తనకు రాష్ట్రంలో నామినేటెడ్ పదవి ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేయగా, దీపా దాస్ మున్షి సైతం సానుకూలంగా స్పందిస్తూ ఇంచార్జీ మంత్రితో మాట్లాడి చూస్తామని తనకు హామీ ఇచ్చినట్లు దస్రూ నాయక్ తెలిపారు.

# కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి నాకే ఇవ్వాలి



### డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి

### ఎమ్మెల్యే మురళి నాయక్‌కు వినతి

కేసముద్రం, జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన సింగిల్ విండో వైస్ చైర్మన్, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి నాకే ఇవ్వాలని కోరుతూ బుధవారం మానుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ను కలిసి తన బయోడేటా తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబటి మహేందర్ రెడ్డి తాను కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ 2004లో కేసముద్రం మండల కాంగ్రెస్ సేవాదళ్ చైర్మన్ గా, 2006లో అమీనాపురం గ్రామ ఉపసర్పంచ్ గా, 2014లో గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 2019లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికలలో అమీనాపురం ఓసి మహిళా రిజర్వేషన్ రాగా తన భార్య అయిన అంబటి లక్ష్మి ని ఎంపీటీసీగా గెలిపించుకున్నానని, ప్రస్తుతం ఎంపీటీసీగా కొనసాగుతున్నట్లు తెలిపారు. 2020 లో జరిగిన సహకార సంఘ ఎన్నికలలో కేసముద్రం ప్రాథమిక సహకార సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికై ప్రస్తుతం ఆ పదవిలో కొనసాగుతున్నానని ,2021-23 ఫిబ్రవరి వరకు కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేశానని,2023 ఏప్రిల్ లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షునిగా నియమితులై కొనసాగుతున్నట్లు మహేందర్ రెడ్డి తెలిపారు. కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కేసముద్రం మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ బలోపేతం కోసం గ్రామ కమిటీలు వేసి అందరి సహకారంతో పార్టీని గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు పటిష్టం చేసినట్లు మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఏపీనిచ్చిన కార్యక్రమాలు చేసుకుంటూ పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో బూత్ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకుల సహకారంతో 11 వేల సభ్యత్వాలను చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మన ప్రియతమ నేత ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపుమేరకు జోడోయాత్ర అంశాలను ఇంటింటికి తీసుకువెళ్లాలని నిర్ణయించిన ప్రకారం కేసముద్రం మండలంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి జోడో యాత్ర కరపత్రాలను ఇస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు పాత్ర నిర్వహించినట్లు అంబటి మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు.పార్టీకి చేసిన తన సేవలను గుర్తించి తనకు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని ఇవ్వాలని అంబటి మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ను కలిసిన వారిలో అంబటి మహేందర్ రెడ్డి వెంట మండల నాయకులు అయుబ్ ఖాన్, యువజన నాయకుడు తరాల వీరేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షుడు గందసిరి శ్రవణ్ , బీసీ సెల్ మండల అధ్యక్షుడు చిట్ల సంపత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపెల్లి మహేందర్ గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, మండల ఉపాధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి ఐతే సారయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు సామ సుధాకర్ రెడ్డి,మిట్టగడుపుల యాకూబ్ ,గండి శ్రీనివాస్, గుగులోత్ రాము , రాజులపాటి మలయ్య , గోపాల శ్రీనివాస్ రెడ్డి, గాదే శ్రీనివాస్ ,మసాడి శ్రీనివాస్, భోరెడ్డి వీరారెడ్డి, కొయ్యడ. అశోక్, పెద్ద కొమురయ్య, అశోక్ తదితరులు ఉన్నారు.

## తిరుమలగిరి మిని మేడారం

## జాతర ఏర్పాట్లపై పరిశీలన



రేగొండ జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారు లో బుగులోని గుట్టల్లో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై బుధవారం సంబంధిత ప్రజా ప్రతినిధులతో రేగొండ ఎంపీడీవో సురేందర్, మండల స్పెషల్ ఆఫీసర్ శామ్యూల్, మండల పంచాయతీ అధికారి రాంప్రసాద్, పి ఆర్ ఏ ఈ సతీష్ బాబు లతో కలిసి జాతరను పరిశీలించారు.ప్రతి రెండు యేండ్ల కు ఒకసారి ఫిబ్రవరి నెలలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర రేగొండ మండలంలో ఎంతో ప్రసిద్ధి చెందింది.దీంతో జాతరకు భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో భక్తులకు జాతరలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మహిళలకు స్నానపు గదులు, మరుగుదొడ్లు, నీటి సరఫరా, జాతరకు రహదారి సౌకర్యం, అలాగే జంపన్న వాగు మరమ్మత్తుల వంటి వాటిపై సంబంధిత అధికారులతో చర్చించి అన్ని ఏర్పాట్లు చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ల రాణి మధుసూదన్ రెడ్డి, ఎంపిటిసి గంట గోపాల్, సమ్మక్క సారక్క జాతర చైర్మన్ పర్ష శ్రీను, జగ్గయ్యపేట గ్రామ సర్పంచ్ పాతపల్లి సంతోష్, పంచాయతీ కార్యదర్శి మమత, తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,బిఆర్ఎస్ యువ నాయకులు లాంచాని శివ, తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి

## బియ్యం అందచేత

టేకుమట్ల జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన సంగి ఆనందరావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేసినట్లు ఆ సంఘం నాయకులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ దుబ్యాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చేకోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులందరం కలిసి 50 కేజీల బియ్యం అందజేయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సంగి సదానందం, సంగి నైనన్, సంగి లెనిన్, సంగి రవివర్మ, సంగి రాజశేఖర్, ఆరు ముళ్ళ మహేందర్, ఆరు ముళ్ల కళ్యాణ్, గసికంటి రాజు, సంగీ మధు, సాగర్, సంగి పాల్, అరుణ్, శనిగరపు బిక్షపతి, ఆరు ముళ్ళ మణిపాల్, ఆరు ముళ్ళ విద్యాసాగర్, సంగి నాగేష్, నందు, చరణ్తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 15న

## సెలవుదినంగా ప్రకటించాలి

### సేవలాల్ విద్యార్థి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

### గుగులోత్ సంతోష్ నాయక్

### మంత్రి సీతక్కకు వినతి



భూపాలపల్లి టౌన్ జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య:సంత్ శ్రీ. సేవలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి15 న సెలవు దినంగా ప్రకటించాలని సేవలాల్ విద్యార్థి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ సంతోష్ నాయక్ బుధవారం మంత్రి సీతక్క ను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రాంబాబు నాయక్ ఆదేశాలతో వినతిపత్రం అందజేయడం జరిగిందని సంత్ శ్రీ, సేవలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి15 న సెలవు దీనంగా ప్రకటించి జయంతి నిర్వహణకు 10 కోట్లు కేటాయించాలని, గిరిజన చట్టాల అమలుకై ప్రతేక ఎస్ టి కమిషన్ ఏర్పాటు చేయాలని, రాష్ట్రం లో నూతనంగా ఏర్పాటయిన గ్రామ పంచాయితీలను రెవెన్యూ గ్రామ పంచాయతీ గా గుర్తించి తండాల అభివృద్ధికి బోర్డు ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఈ సందర్భంగా వినతిలో పేర్కొన్నారు. వినతిపత్రంలో పేర్కొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సీతక్క అన్నట్లు ఆయన తెలిపారు.

# అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని అందించాలి

**వచ్చే వేసవి నాటికి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి**

**నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి సమస్యపై నివేదిక అందించండి**

**అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయిస్తాం**

**మిషన్ భగీరథ కాంటాక్ట్ ఉద్యోగుల పనివేళల్లో మార్పు చేయండి**

**ప్రజలకు ఇబ్బంది కలిగితే సహించేది లేదు**

**మినీ మేడారం జాతరాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మిషన్ భగీరథ, ఎండోమెంట్,డిఆర్ డిఓ అధికారులతో సమీక్ష**



గణపురం,జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య: నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ త్రాగునీటిని అందించేలా అధికారులు కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని గాంధీనగర్ గ్రామశివారులోని మిషన్ భగీరథ గ్రిడ్ ను మిషన్ భగీరథ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర పరిశీలించారు. మొదటిసారిగా మిషన్ భగీరథ గ్రిడ్ కు వచ్చిన ఎమ్మెల్యే జిఎస్ఆర్ ను అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.గణప సముద్రం నుండి మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న సురక్షిత మంచినీటి సరఫరాకు సంబంధించిన నీటి శుద్ధికరణ, పంపింగ్ తదితర వివరాలను అధికారులు ఎమ్మెల్యే జిఎస్ఆర్ కు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఈ పథకంలో ఎంత మంది పనిచేస్తున్నారు,ఎంత సమయం,ఎంత జీతం ఇస్తున్నారని అధికారులను అడగగా 12 గంటల పని దినంతో వేతనాలు అందిస్తున్నామని తెలిపారు. అధికారుల వివరణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కార్మికుల హక్కుల పరిరక్షణ ఉండాలని ఉండవలసిన సిబ్బంది అవసరం కంటే తక్కువ మంది కార్మికులతో పని చేయిస్తూ కాంట్రాక్టర్ లబ్ధి పొందే విధంగా చేస్తున్నారని అలా కాకుండా లేబర్ ఆక్ట్ ప్రకారం పని సమయాన్ని ఎనిమిది గంటలకు కుదించి, వేతనాలు అందించాలన్నారు. అదనంగా ఎంత మంది అవసరం అవుతారో సత్వరమే నియామకాలు చేపట్టి స్థానికులకు అవకాశం కల్పించి ఫిబ్రవరి 1నుండి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.నూతన నియమాకాలలో సొంత మండలంలోని నిరుద్యోగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.గ్రామాలలో పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూడాలని, బోర్ లు వేసి మోటార్లు బిగించని వాటిని సత్వరమే పూర్తి చేయాలని, ప్రజా అవసరాల కొరకు ఇంకా ఏమైనా నూతన బోర్లు అవసరం అవుతాయో నివేదిక రూపంలో అందిస్తే సత్వరమే నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని,సంవత్సరాల తరబడి తమతో వెట్టి సాకిరి చేయించుకుని జీతం లేకుండా మిషన్ భగీరథ పథకంలో పనిచేశామని తమకు న్యాయం చేయాలని గాంధీనగర్ గ్రామానికి చెందిన కొంతమంది నిరుద్యోగులు ఎమ్మెల్యే జిఎస్ఆర్ దృష్టికి తీసుకురాగా సంబంధిత కాంట్రాక్టర్ తో అధికారులు చర్చించి పని చేసిన కాలానికి పూర్తి వేతనం చెల్లించాలని వారు అధికారులను ఆదేశించారు.గ్రామానికి చెందిన దివ్యాంగురాలు అమృత సుమలత తనకు ఎలక్ట్రికల్ స్కూటీ అందించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వారం రోజులలోపు ప్రభుత్వపరంగా అందిస్తామని, అంతేకాకుండా మిషన్ భగీరథ గ్రిడ్ లో ఏదైనా చిన్నపాటి ఉద్యోగం కల్పించాలని అధికారులను ఆదేశించారు. మళ్ళీ వారం రోజుల్లోపు పరిశీలనకు వస్తానని సమావేశంలో తీసుకున్న నిర్ణయాలన్నీ అమలు చేయాలని, అధికారులు సహకరించి అభివృద్ధికి సహకరించాలన్నారు.ఎండోమెంట్,డిఆర్ డి ఓ అధికారులతో మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని నియోజకవర్గంలో జరిగే గద్దెల వద్ద అవసరమైన త్రాగునీరు,విద్యుత్ తో పాటు మౌలిక వసతులు కల్పించాలని,రహదారుల విస్తరణ చేపట్టాలన్నారు.జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కాళేశ్వరం, బుగులోని జాతరలు ఉన్నాయని నియోజక వర్గంలో ఉన్న కోడవటంచ, బుగులోని జాతరకు అవసరమైన శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు అధికారులు పంపాలని ఆదేశించారు.అభివృద్ధికి అవసరమైన నివేదికలు అందిస్తే జిల్లా కలెక్టర్ డిఎంఎఫ్ టి నిధులు, సిఎస్ఆర్ నిధుల నుండి సత్వరమే మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే గండ్ర హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఏ పిడి పురుషోత్తం ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి తహసిల్దార్ మురళీధర్ రావు,గాంధీనగర్ గ్రామ సర్పంచ్ మాదం మమత సుధాకర్, ఆర్ఐ రహేమద్ పాష,ఇంట్రా ఈఈ నిర్మల,గ్రిడ్ ఈఈ మాణిక్యాలరావు, డిఈ లు పరమేశ్వరి,మధు కుమార్, చంద్రు ఏఈలు రంజిత్ ,ప్రశాంత్, నియోజకవర్గంలోని మండలాల మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది, నాయకులు కొత్త వెంకన్న, పొనగంటి మలహల్ రావు, ముత్యాల రాజయ్య, సూరినేని సంపత్ రావు,కాలువ రామ్ రెడ్డి, బొచ్చు స్వామి,మునిగాల రమేష్, పోశాల మహేష్,ఆర్ పి గణేష్, సాయిని నాగేశ్వర్ రావు, ఆరుముళ్ళ ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు చేయూత



కేసముద్రం, జనవరి 17, మేజర్ న్యూస్ (సూర్య);2024-25 విద్యా సంవత్సరంలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్కూల్ టాలెంటెడ్ విద్యార్థులకు చేయూతనివ్వనున్నట్లు తెలిపారు.నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఇండియా, వ్యవస్థాపకులు మోహన్ ఎన్ఐటి వరంగల్, కేసముద్రం మండల నివాసి మాట్లాడుతూ.. 2024-25 విద్యా సంవత్సరంలో వెలువడే గురుకుల, కాలేజీ ఎంట్రన్స్ పరీక్షలు నవోదయ ,సైనిక్, మిలిటరీ స్కూల్,ఏకలవ్య,టిజి సెట్, మోడల్ స్కూల్, ఇంటర్ సిఓఇ, పాలీ సెట్, వివిధ పరీక్షలకు ఫౌండేషన్ మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ తరుపున అప్లికేషన్ పేమెంట్ చేయడం, స్టడీ మెటీరియల్స్ పంపిణి, ఫౌండేషన్ డిజిటల్ లైబ్రరీ యాక్సెస్, మెంటార్షిప్, ఇలాంటి చారిటీ కార్యక్రమాలు గవర్నమెంట్ స్కూల్ లో చదువుతున్న టాలెంటెడ్ విద్యార్థులకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.అర్హత గల విద్యార్థులు తమ ఫౌండేషన్ నెంబర్ 78927 82387 కి సంప్రదించా ల్సిందిగా కోరారు. పేద విద్యార్థులు స్కూలింగ్ నుంచి జాబ్ లో స్థిరపడే వరకు తగిన గైడెన్స్, చేయూత ఇవ్వడానికి, ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జై విజ్ఞాన్, జై భారత్ అనే నినాదంతో ముందుకు వెళుతున్నట్లు మోహన్ తెలిపారు.

# గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించాలి


**డిఆర్డిఓ మొగులప్ప**



దేవరుప్పుల జనవరి 17 (మేజర్ న్యూస్ సూర్య): గ్రామ అభివృద్ధిపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని డి ఆర్ డి ఓ మొగులప్ప అన్నారు. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, వారాంతపు సమీక్షపై మండల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. గ్రామాలలో తిరిగి అభివృద్ధి కార్యక్రమాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఎంపీడీఓ మండలంలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టాలని, పంచాయతీ కార్యదర్శులతో కోఆర్డినేషన్ చేయాలన్నారు. ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమామహేశ్వర్ ఎంపీఓ సురేష్ కుమార్ ఏపీఓ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# చరిత్ర కలిగిన ఆలయానికి రక్షణ

## గతంలో నాలుగు సార్లు చోరీ



మరిపెడ,జనవరి 17,మేజర్ న్యూస్(సూర్య): చరిత్ర కలిగిన ఆలయానికి రక్షణ లేకపోవడం చాలా దురదృష్టకరం.ఆలయంలో స్వామివారి సేవలకు వినియోగించే ఇత్తడి వాహనాలను అపహరించారు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలోని సీతారామంచంద్రస్వామి ఆలయానికి 150 ఏళ్ల చరిత్ర ఉంది. గతంలో నాలుగు సార్లు చోరీకి పాల్పడ్డారని ప్రసిద్ధిగాంచిన దేవాలయానికి రక్షణ లేకపోవడం, సీసీ కెమెరా ఏర్పాటు చేయకపోవడం కారణంగా చోరీకి పాల్పడ్డారని గ్రామస్తులు తెలిపారు ఇప్పటికైనా పోలీస్ శాఖ దృష్టి సారించి సిసి కెమెరా ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ దేవాలయంలో స్వామి వారి సేవకు వినియోగించే ఇత్తడితో చేసిన గరుడ వాహనం, అశ్వ వాహనం, ఆంజనేయ స్వామి వాహనం మూడు కలిపి సుమారు 200 కేజీల సొత్తు అపహరణకు గురైనట్లు ఆలయ అర్చకులు తెలిపారు. కాగా దొంగిలించ బడిన సొత్తు సుమారు రూ.3 లక్షల వరకు విలువ చేస్తుందని తెలిపారు. అయితే దుండగులు ఆలయ వెనుక భాగంలోని ఉద్యానవన ప్రదేశం నుంచి లోనికి ప్రవేశించి స్టోర్ రూం తాళాలు పగులగొట్టి వాహనాలు అపహరించినట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు ఆలయ అర్చకులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా గతంలో కూడా దొంగలు విగ్రహాలు అపహరించారని, కానీ మహిమాన్విత విగ్రహాల అపహరణ అనంతరం వారి వారి ఇండ్లలో కీడు జరగటంతో తిరిగి దొంగలే విగ్రహాలు ఆలయానికి అప్పగించిన దాఖలాలు ఉన్నాయని ఆలయ పూజారి తెలిపారు.

# అధైర్య పడవద్దు యాదవ సంఘం అండగా ఉంటుంది

**మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా అధ్యక్షులు మేకల సంపత్ యాదవ్**



మల్హార్ రావు17, మేజర్ న్యూస్, (సూర్య): మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కొడపర్తి రమేష్ యాదవ్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందగా రమేష్ కుటుంబాన్ని బుధవారం అఖిల భారత యాదవ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మేకల సంపత్ యాదవ్ పరమార్శించి ఓదార్చారు. అధైర్య పడవద్దని యాదవ సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని, భరోసా ఇచ్చి రూ 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో వారి వెంట యాదవ సంఘం జిల్లా యూత్ ఉపాధ్యక్షులు నలిగేటి సతీష్ యాదవ్, కాటారం సబ్ డివిజన్ ప్రదాన కార్యదర్శి బోయిని రాజయ్య యాదవ్, మండల గౌరవ అధ్యక్షులు యాదండ్ల రామన్న యాదవ్, నాయకులు కత్తెరసాల యాదవ్, మొగిలి రాజ్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి



**- రైతులు తప్పనిసరిగా కెపాసిటర్లు వాడాలి**

**- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్**

మరిపెడ, జనవరి 17,మేజర్ న్యూస్(సూర్య): వ్యవసాయ శాఖ అధికారులు, ఆర్టికల్చర్ అధికారులు రైతులకు ఆరు తడి పంటలు, లాభదాయక పంటలపై అవగాహన కల్పించాలని,యాసంగికి సాగునీటి ఎద్దడి లేకుండా అన్ని చెరువులు ఎస్సారెస్పీ జలాలతో నింపాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ సూచించారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుగులోత్ అరుణ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై అధికారులు ప్రజా ప్రతినిధులకు సలహాలు సూచనలు చేశారు. పెండింగ్ సమస్యలు, సర్పంచులకు బిల్లుల మంజూరు గురించి చర్చించారు. తొలుత వ్యవసాయశాఖ అధికారి యాసంగి పంటకు సంబంధించిన పద్దులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు 2 ఎకరాల లోపున్న 11,652మందికి సుమారు రూ.5కోట్ల వరకు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయిని, ఇంకా రూ.9.36 కోట్లు రెండెకరాల కన్నా అధికంగా ఉన్న రైతులకు జమకావాల్సి ఉందని తెలిపారు.అదేవిధంగా యాసంగి పంటలకు సంబంధించి మండలంలో 10క్లస్టర్ల వారీగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం ఉద్యానావన అధికారిణి అనీతా శ్రీ మాట్లాడుతూ రైతులకు ఏఏ పంటలపై సబ్సిడీలు ప్రభుత్వం అందిస్తోందో వివరించారు. రైతులకు లాభదాయమైన పంటలుగా డ్రాగెన్ ఫ్రూట్, ఆయిల్ పాం ఉంటుందని వాటికి సబ్సిడి ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం మిషన్ భగీరథ అధికారులు వివరాలు తెలుపుతుండగా యల్లంపేటలో అధికారుల నిర్లక్ష్యంతో ఇద్దరు జారీ పడి గాయాలపాలయ్యారని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావటంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించారు. అతి త్వరలో సమస్య పరిష్కరించాలని, ఎండకాలం సమీపిస్తున్నందున అన్ని గ్రామాల్లో తాగు నీటి ఇక్కట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం ఇరిగేషన్ శాఖ డీఈ మాట్లాడుతూ కాళేశ్వరంలో మేడిగడ్డ,అన్నారం బ్యారేజీల్లో నీటి లభ్యత లేకపోవటంతో ఈ సారి వారబంధీ పద్దతిన మార్చి 30వ తేదీ వరకు సాగు నీటి విడుదల చేయనున్నట్లు తెలిపారు.ప్రతిసారి మండలానికి 31టీఎంసీల నీటి అవసరం ఉండగా,ఈసారి నీటి లభ్యత లేని కారణంగా 20టీఎంసీలు విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కాగా పలు గ్రామాల సర్పంచ్ లు తమ చెరువులకు కెనాల్ అనుసంధానం లేక ఎండుతున్నాయని, యాసంగి పంట కోసం అనువుగా ఉన్న చోట తూములు ఏర్పాటు చేయాలని కోరగా అధికారులను క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

### కెపాసిటర్ల ఏర్పాటు తప్పనిసరి..

రైతులకు 24గంటల కరెంటు అందిస్తుండటంతో ఓవర్ లోడ్ సమస్య ఉత్పన్నం అవుతోందని, దీంతో తరచూ ట్రాన్స్ ఫార్మర్లు పాడైపోతున్నాయని విద్యుత్ శాఖ అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ రైతులు తప్పనిసరిగా కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని,ఎండకాలంలో గృహాలకు,మోటార్లకు విద్యుత్ వినియోగం పెరుగుతుందని దీంతో లోడ్ అధికమవుతుందని తప్పనిసరిగా రైతులు మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలన్నారు. దీని ధర కేవలం రూ.450 ఉంటుందని దీని ద్వారా మోటార్లు కూడా కాలిపోకుండా భద్రత ఉంటుదందని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి నిధుల మంజూరు, పనుల వివరాలు నియోజకవర్గ వ్యాప్తంగా అందించాలన్నారు. అధికారులు అందరు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని,క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా పని చేయాలన్నారు. అదే విధంగా ఆరుతడి, లాభదాయ పంటలు పొగాకు, దానిమ్మ, డ్రాగెన్ ఫ్రూట్, ఆయిల్ పాం వంటి పంటలపై రైతులకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి తెలియజేయాలన్నారు.అనంతరం కార్యదర్శులు సైతం తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందించారు.ఈ సమావేశంలో జెడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, భారాసా జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీను,ఎంపీడీవో కేలోత్ ధన్ సింగ్, వ్యవసాయ అధికారి వీరాసింగ్, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ బ్యారేజి కంట్రోల్ రూమ్ ఆఫీసులో అడిషనల్ డీజి సోదాలు

**హరిత హోటల్ లో మేడిగడ్డ డి ఈ, ఈ ఈ, లతో సమావేశం**

**క్షేత్ర స్థాయి పరిశీలనలో అడిషనల్ డీజి రాజీవ్ రతన్**

**రంగంలో విజిలెన్స్, ఎన్ ఫోర్ మెంట్ అడిషనల్ డిజి..బృందం**



మహాదేవపూర్, జనవరి 17, మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వరం ప్రాజెక్టు పై క్షేత్ర స్థాయి పరిశీలనలో విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ బృందం రంగంలోకి దిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ బ్యారేజి కుంగు బాటు, అన్నారం బ్యారేజి కి బుంగ. కన్నెపల్లి పంపు హౌస్ ల సంబంధించిన లోపలపై క్షేత్ర స్థాయిలో (ఫిజికల్ ) విచారణకు విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అడిషనల్ డి జీ రాజీవ్ రతన్, బృందం బుధవారం నాడు మేడిగడ్డకు చేరుకున్నారు,ఆయనతో పాటు అడిషనల్ ఎస్ పి శ్రీనివాసులు, మరో ముగ్గురు వున్నారు,ముంద స్తుగా కాళేశ్వరం లోని హరిత హోటల్ చేరుకున్న వారు మేడిగడ్డ బ్యారేజి డి ఈ, లు ఈ ఈ లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు, అనంతరం వారిని వెంటబెట్టుకుని మేడిగడ్డ బ్యారేజి వద్ద కంట్రోల్ రూమ్ కార్యాలయంలో తనిఖీ లు చేపట్టారు,గత ఐదు రోజుల క్రితం కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ, అన్నారం, సుందిల్లా,బ్యారేజి ల సంబంధించి ఇరిగేషన్ కార్యాలయాలతో పాటు రామగుండం, హైదరాబాద్, లోని జల సౌద ఈ ఎన్ సి కార్యాలయం, క్యాంప్ ఆఫీస్ లు, ప్రాజెక్టు నిర్మాణ సంస్థల ఆఫిస్ లల్లో విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులుగా పదిచోట్లా ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఆయా బ్యారేజి ల కు సంబందించిన కీలక డాక్ మెంట్లు సిజ్ చేసి హెడ్ ఆఫిస్ కు తరలించారు.ప్రాజెక్టు ముఖ్యమైన రికార్డులను ఇంజనీరింగ్ ఎక్స్ ఫర్ట్ అధికారులతో పూర్తి స్థాయిలో పరిశీలించినట్లు తెలుస్తుంది, కాళేశ్వరం ప్రాజెక్టు లో కీలకమైంది మేడిగడ్డ బ్యారేజి దానిపై ఇంజనీరింగ్ ఎక్స్ ఫర్డ్ ల సూచనల మేరకు క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసేందుకు అడిషనల్ డీజి రాజీవ్ రతన్ బృందం మేడిగడ్డకు వచ్చినట్లు తెలుస్తుంది, మేడిగడ్డ ఫిల్లర్ కుంగు బాటు, నిర్మాణ సంస్థలు ప్రాజెక్టు నిర్మాణ దశలో నిపుణుల సలహాలు పాటించారా, సాంకేతిక పరమైన అంశాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. ప్రాజెక్టు లో కాంక్రిట్, స్టీల్ వాడకం, పిల్లర్ల వారీగా క్యూరింగ్ తదితరులు అంశాలపై మేడిగడ్డ బ్యారేజి ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయనున్నట్లు సమాచారం.

## పల్లె కళలను పరిరక్షిద్దాం

**నైనాల గడ్డ రుణం తీర్చుకుంటా**

**ప్రముఖ వైద్యురాలు కొత్త జ్యోత్స్న ప్రియ**

**ఘనంగా సంక్రాంతి సంబరాలు**



నెల్లికుదురు, జనవరి17 మేజర్ న్యూస్( సూర్య): గ్రామీణ కళలను పరిరక్షించేందుకు ఒకరు కృషి చేయాలని, నైనాల గడ్డం రుణం తీర్చుకునేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని ప్రముఖ వైద్యురాలు కొత్త జోత్స్నా ప్రియ అన్నారు. మండలంలోని నైనాలలో గత రెండు రోజులుగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు మంగళవారం రాత్రి మూసాయి. నాలుగు దశాబ్దాలుగా ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు అమరజీవి పెరుమాండ్ల జగన్నాథం మెమోరియల్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గులు డాన్స్ పదో తరగతి మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తారు. ఈ ఏడాది యధావిదంగా కార్యక్రమాలు నిర్వహించి బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ జోత్స్నప్రియ మాట్లాడుతూ.. కళల్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. వైద్య పరంగా గ్రామానికి సేవ చేసేందుకు తాను ఏప్పటికే ముందు వరుసలో ఉంటానని, ప్రతి ఒక్కరు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఏదగాలని అభిలాషించారు. యూత్ క్లబ్ చేస్తున్న సేవల్ని కార్యక్రమాల్ని అభినందించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు, న్యాయ నిర్ణీతలుగా ఉపాధ్యాయ సంఘం నేత పెరుమాండ్ల యాదగిరి ప్రభుత్వ ఉపాధ్యాయులు ఏర్పుల యుగంధర్,శివార్ల నగేష్ బాబు బొడ్డు రవి ఏర్పుల బిక్షపతి కార్యక్రమ నిర్వహకులు జగన్ రామరాజు సమ్మయ్య తోట నరసయ్య బాణాల యాకయ్య తోట సునీల్ రొయ్యల రాజు తో పాటు తదితరులు ఉన్నారు.

## దేవగిరిపట్నం పాఠశాలలో అడ్మిషన్ కోసం ఆహ్వానం

**పాఠశాల ప్రిన్సిపల్ శైలజ వెల్లడి**




ములుగు, సూర్యప్రతినిధి జనవరి 17 (మేజర్ న్యూస్): 2024 సంవత్సరానికి టిఎంఆర్ఎస్ ములుగు దేవగిరిపట్నం పాఠశాల అడ్మిషన్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 18 నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని టిఎం ఆర్ఎస్ దేవగిరిపట్నం ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. వచ్చేనెల ఫిబ్రవరి 6వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఉందని, ముస్లిం, క్రైస్తవులు, పార్సీలు, జైనులు, సిక్కులు, బౌద్ధులతో సహా నాన్ మైనారిటీ ఎస్సీ ఎస్టీ, బీసీలు ఐదో తరగతిలో ఫ్రెష్ గా అడ్మిషన్ తీసుకోవచ్చని పాఠశాల ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. ఐదో తరగతిలో ముందుగా వచ్చిన ముస్లింలకు అవకాశం ఉంటుందన్నారు. నాన్ మైనారిటీ కోటాలో లక్కి డిప్ ద్వారా ఎంపిక చేయబడును. ఇట్టి అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ప్రకటనలో కోరారు. మరిన్ని వివరాలకు వెబ్సైట్ తీతీతీ. ఝుట్చుజీట్టుజ్యూఙ్చ్చు.ఛిఙుజౌఠి. జీ 7995057915 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని కోరారు.

# పన్నుల సేకరణలో రోజువారీ లక్ష్యాన్ని సాధించాలి

### జిడబ్ల్యూఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

### ఆకస్మికంగా క్షేత్ర స్థాయిలో రెవిన్యూ కాలనీ, రామాలయం వీధిలో పన్నుల సేకరణ పరిశీలన

### లక్ష్యాలు సాధించకుంటే కఠిన చర్యలు

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 17మేజర్ న్యూస్( సూర్య): పన్నుల సేకరణలో రోజువారీ లక్ష్యాన్ని సాధించాలని రెవెన్యూ సిబ్బందిని జిడబ్ల్యూఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు.బుధవారం ఆయన రెవిన్యూ కాలనీ, రామాలయం వీధిలో చేస్తున్న పన్నుల సేకరణను క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి బిల్ కలెక్టర్ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించి నివేదించాలని అన్నారు. లక్ష్య సాధనలో వెనుకంజలో ఉన్న రెవెన్యూ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆస్తి పన్నుతో పాటు వాటర్ టాక్స్ పై శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా బడా బకాయిదారులపై ప్రత్యేక శ్రద్ధ వహించిన వారి నుండి పన్నులు వసూలు చేయాలని తెలిపారు.బిల్ కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పన్ను సేకరించేలా ప్రతి రోజు రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు



పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఓ సుదర్శన్, ఆర్ ఐ రజనీ, బిల్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం అనంతరం కమిషనర్ షేర్ రిజ్వాన్ భాషా డెప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ ఆఫీసర్లు ఇన్స్పెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి ఆస్తి పన్ను, నీటి పన్ను సేకరణ పురోగతిని సమీక్షించి వారం రోజుల్లో ప్రగతి కనబడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



### రెండు పడకల ఇళ్ళ దరఖాస్తుల పై

## విచారణ చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 17 మేజర్ న్యూస్: రెండు పడకల ఇళ్ళ దరఖాస్తుల పై పారదర్శకంగా విచారణ చేపట్టాలనీ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంబంధిత విచారణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, భూపాలపల్లి పట్టణంలో రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపు లో అవకత వకలు లేకుండా పక్కగా విచారణ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.విచారణ పూర్తయిన తర్వాత 35 అంశాలతో కూడిన దరఖాస్తు దారుల వివరాలు భద్రపరచి విచారణ అనంతరం దరఖాస్తు దారుల వివరాలు నోటీస్ బోర్డు లో పెట్టాలన్నారు.వేషాల పల్లి రెండు పడకల ఇళ్ళ నిర్మాణం లో భూములు కోల్పోయిన వారిని సత్వరం గుర్తించి వారికి లబ్ధి జరిగేలా చూడాలన్నారు.ఒక్కో దరఖాస్తు రెండు సార్లు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుంటే వారిని గుర్తించి వాటిలో ఒకటి తొలగించాలన్నారు.ప్రతి ఒక్క దరఖాస్తుదారు ఇంటి వద్ద కు వెళ్లి పక్కగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, విచారణ అధికారులు,మున్సిపల్ కమిషనర్ అనిల్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### చైర్మన్ అయిలి మారుతి డిమాండ్



మహాదేవపూర్. జనవరి 17. మేజర్ న్యూస్ సూర్య: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ గ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండ గుల్ని కఠినంగా శిక్షించాలని జయశంకర్ ఫౌండేషన్ చేర్మెన్ అయిలి మారుతి డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఛైర్మన్ అయిలి మారుతి మాట్లాడుతూ తెలంగాణలో ఎంతో గౌరవప్రదమైన ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా బాధాకరమని అని కన్నీళ్లు పర్యంతమయ్యారు. తెలంగాణను తీసుకొచ్చిన మహానియుడికి ఇచ్చే గౌరవం ఇదేనా అని అన్నారు. జయశంకర్ సార్ మన మధ్యన లేకున్నా తెలంగాణ రాష్ట్ర ప్రజలలో స్థిరకాలం నిలిచిపోతాడని తెలంగాణ రావడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని జయశంకర్ గారిని ప్రతి ఒక్కరూ పూజించాలని ఆయన అన్నారు. అలాగే ఈ దారుణానికి పాల్పడిన దుండగుణికి కఠినమైన శిక్షను విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. మళ్లీ ఇలాంటిఘటనలు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర డిజిపిని కోరారు



## అన్నం పరబ్రహ్మ స్వరూపం

## రెండు వందల రోజులకు చేరిన లయన్స్

### ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

జనగామప్రతినిధి జనవరి 17మేజర్ న్యూస్ సూర్య: అన్నం పరబ్రహ్మ స్వరూపం అనీ దాన్ని అవసరార్థులకు వితరణ చేయడం మహా భాగ్యం అని లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ పూర్వ జిల్లా గవర్నర్ లు కన్న పరశురాములు, డా. డి. లవకుమార్ రెడ్డి అన్నారు. బుదవారం ఉదయం చంపక్ హిల్స్ లోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో వారు పాల్గొని మాట్లాడారు.లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా పరిధిలో ఉన్న రీజియన్ 6, 7 సారధుల ఆధ్వర్యంలో గత 200 రోజులుగా జనగామ ప్రభుత్వ మాత శిశు సంరక్షణ ఆసుపత్రి ఆవరణ లో నిర్వహిస్తున్న ఉచిత నిత్య అల్పాహార వితరణ కార్యక్రమం జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వర్ రావు మార్గదర్శనంలో విజయవంతం అయిందని పూర్వ గవర్నర్ లు అభినందించారు. ఇప్పటివరకు సుమారు పది లక్షల రూపాయల తో, ప్రతి నిత్యం ఉదయం 08:30 గంటలకు సుమారు 300 మంది అవసరార్థులకు, హాస్పిటల్ కు వచ్చే పేషెంట్ తాలుకు సహాయకులకు, నిరుపేదలకు నిర్వీరామంగా ప్రతినిత్యం అందుబాటులో నాణ్యత తో కూడిన భోజనం అందించడం జరుగుతున్నదని రీజియన్ చైర్మన్ లు కే. రాజశేఖరరెడ్డి, రాపాక విజయ్, కోఆర్డినేటర్లు జైన రమేష్, శ్రీ బాష్యం రఘు తెలియచేసారు.ఈ కార్యక్రమ నిర్వహణకు సహాయ పడుతున్న వివిధ దాతలకు, జనగామ, పాలకుర్తి రీజియన్ ల పరిధిలోని జోన్ చైర్మన్ లు, సుమారు 25 క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, ముఖ్య నాయకుల కృషి ప్రశంసనీయమని తెలిపి కేక్, పండ్లు, స్వీట్లు పంచారు, ఇలాగే సంవత్సరం మొత్తం పూర్తి చేస్తామని తెలిపారు.ఈ రోజు దాతలుగా ముందుకు వచ్చిన లయన్ ఉప్పుగల్ల రవీందర్, గ్యాట్ లీడర్ లయన్ గంగిశెట్టి ప్రమోద్ లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో నిర్వహన బాధ్యులు మధు, సురేష్, పూర్వ రీజియన్ చైర్మన్లు సి.ఉపేందర్ రెడ్డి,అల్లాడి ప్రభాకర్, నాగబండి రవీందర్, కుర్రేముల యాదగిరి, గ్యాట్ లీడర్ కృష్ణ జీవన్ బజాజ్, జోన్ చైర్మన్ పప్పు వెంకట్ రెడ్డి, బజ్జురి వేణుగోపాల్, రవీందర్ రెడ్డి, వివిధ క్లబ్ ల బాధ్యులు అల్లాడి మహేష్, అంబటి రాజయ్యా, బీజ్జల నవీన్ గుప్తా, బచ్చు రమేష్,శివరామ కృష్ణ,వెంకట్ మల్లారెడ్డి, ఎంసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి బండ్ పనుల్లో వేగం పెంచండి

### కూడా వైస్ చైర్మన్/ బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

### బండ్ నిర్వహణపై సూచీర్ ఇండియాపై అసహనం




వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య)భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న పనుల్లో వేగం పెంచాలని కూడా వైస్ చైర్మన్/ బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు.బుధవారం భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులు కొనసాగుతున్న తీరును పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అసహనం వ్యక్తం చేశారు.బండ్ ప్రారంభం లో కొనసాగుతున్న బ్యూటిఫికేషన్ పనులు,నిర్వహణ పనులు సూచించిన విధంగా సాగడం లేదని అసహనం వ్యక్తం చేస్తూఈ సందర్భంగా కమిషనర్ భద్రకాళి బండ్ నిర్వహణను పరిశీలించి నిర్వహణ ఏజెన్సీ సుచిర్ ఇండియా సంస్థ పనితీరు ఆశించిన స్థాయిలో లేదని లైటింగ్, శానిటేషన్,పచ్చదనం పెంపు అనుకున్న విధం గా జరగడం లేదని అట్టి సంస్థ పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భం గా కమీషనర్ అధికారులను ఆదేశించారు.ఇట్టి ఈ కార్యక్రమంలో కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, హెచ్ ఓ వేణుగోపాల్, ఈ ఈ భీమ్ రావు,డి ఈ రఘు తదితరులు పాల్గొన్నారు.



# మేడారం అభివృద్ధి పనులను

# గడువులోగా పూర్తి చేయాలి




**రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

తాడ్వాయి జనవరి 17 మెజర్ న్యూస్ సూర్య: రానున్న మేడారం మహా జాతరలో భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను సూచించిన గడువు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం మేడారం లో పర్యటించిన మంత్రి పనుల పురోగతిపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్కతో కలసి సమక్క వివిధ శాఖలచే చేపడుతున్న పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ,ఆర్ అండ్ బి, పిఆర్, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ డబ్ల్యూఎస్ పనులు త్వరితగతిన చేపట్టి, జనవరి 30 లోపు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.అటవీశాఖ అధికారులు మేడారం వచ్చే దారులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అన్ని శాఖల వారు చేపడు తున్న పనులకు మనుషులు పెంచి, యంత్ర పరికరాలు పెంచి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. జాతరని ప్లాస్టిక్ రహిత జాతరగా, పర్యావరణహితంగా ఉండాలని అన్నారు. ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించినట్లు, కాటన్ సంచులు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రారం భం నుండే ప్లాస్టిక్ నిషేధాన్ని అమలుచేస్తున్నట్లు, ఫ్లెక్సీలు లేకుండా, పెయిం టింగ్, క్లాత్ బ్యానర్లు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జాతరకు కొత్త శోభ తీసుకొచ్చే ప్రణాళికలు, ప్రయత్నం చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో మంత్రి సితక్క మాట్లాడుతూ, జాతరకు పక్కా ప్రణాళికతో విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు.అన్ని సివిల్ పనులు ఈ నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు.



ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రోడ్డు నిర్మాణాలు, మరమ్మతులు, విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. జాతరకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జనవరి 30 నాటికి అన్ని పనులు పూర్తి చేయాల న్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్ర స్థాయిలో వుంటూ, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాతరను సమిష్టి కృషితో విజయవంతం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరిష్ , అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్,ఐ,టిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) పి శ్రీజ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ దేవాదాయ శాఖ కమిషనర్, డిఎంహెచ్వో అప్పయ్య, డిపిఓ వెంకయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్పర్సన్



పరకాల, జనవరి 17, సూర్య న్యూస్ : నినాదం పత్రిక 2024 క్యాలెండర్ ను పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ బుధవారం పరకాల మున్సిపల్ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడారు . కార్యక్రమంలో నినాదాం పత్రిక పరకాల ఆర్సి రిపోటర్ గడ్డం బాలరాజు, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్రెడ్డి, కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్ , పాత్రికేయులు పాల్గొన్నారు.



## గంజాయి పట్టివేత

మహా ముత్తారం జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తార బుధవారం యామన్ పల్లి గ్రామం వద్ద 980 గంజాయిని పట్టుకున్నారు గంజాయిని సరఫరా చేస్తున్న ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పెంటిపాక గ్రామం సిరోంచ మండ లం గడ్చిరోలి జిల్లా మహారాష్టకు చెందిన దుర్గం మిలింద్ అంకులు (27) దుర్గం సతీష్ నగేష్ (25)లు మహారాష్ట్ర నుండి గంజాయిని మండలంలోని గ్రామాలలో గంజా యి తాగే వారికి సరఫరా చేయడానికి రాగా బుధవారం యమన్ పల్లి శ్రీ శ్రీనివాస మెడికల్ షాప్ వద్ద పట్టుకొని పంచుల సమక్షంలో విచారించి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ సుధాకర్ పేర్కొన్నారు.వారి వద్ద నుండి 980 గ్రాముల గంజాయిని మరియు రెండు సెల్ ఫోన్లు స్వాధీనపరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రాజేందర్ మషుక్ లు పాల్గొన్నారు.

## గుడిసెలు వేసుకున్న వారికి ఇంటి నెంబర్లను కేటాయించాలి

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా**

**మున్సిపల్ కమిషనర్ కు వినతి**




భూపాలపల్లి రూరల్, జనవరి 17 మేజర్ న్యూస్ సూర్య: పాత ఎర్ర చెరువులో గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటి నెంబర్ కేటాయిం చాలని ప్రజాసంఘాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భూపా లపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సి పాలిటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. . ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ, 2023 జనవరి 25న పాత ఎర్ర చెరువు లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి నెంబర్లు కేటాయించాలని, పేదల నివసిస్తున్న పాత ఎర్ర చెరువులో మంచినీటి సౌకర్యం కల్పించాలని, నవంబర్ నెలలో ఫేస్ టు డబల్ బెడ్ రూమ్ కింద కేటాయించినరూములకు లబ్ధిదారులందరికీ అలాట్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు బంధు సాయిలు, వెలిశెట్టి రాజయ్య,ఆదివాసీ గిరిజన సంఘం తరపున పోలం రాజేందర్, కెవిపిఎస్ గుర్రం దేవేందర్, డివైఎఫ్ఐ ఏ శ్రీకాంతు, మహిళా సంఘం రజిని, వ్యవసాయ కార్మిక సంఘం చిన్న రాజేందర్ వి లక్ష్మి, ప్రీతి, స్మరణ్, రమేష్, శేఖర్, రవికుమార్, మహేందర్, స్వర్ణలత, శ్రీధర్,రోజా,తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతో సమస్యలను పరిష్కరించుకుందాం

**ఐజేయు వరంగల్ జిల్లా**

**అధ్యక్షులు శ్రీరామ్ రామ్ చందర్**

**ఉర్దూ జర్నలిస్టులకు ఘన సన్మానం**



వరంగల్ సూర్య ప్రతినిధి, జనవరి 17, మేజర్ న్యూస్ : ఐక్యతతో సమస్యలను పరిష్కరించుకుందామని వరంగల్ జిల్లా ఐజేయు అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరామ్ రామ్ చందర్, మట్ట దుర్గా ప్రసాద్‌లు అన్నారు. బుధవారం తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్ని లిస్ట్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కమిటీలో ఐజే యు జర్నలిస్టులు జయకేతనం ఎగుర వేశారు. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎండి సాజిద్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ అక్రమ్, కోశాధికారిగా ఎండి అమీర్‌లు గెలుపొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో శ్రీరాం రాంచందర్, మట్ట దుర్గాప్రసాద్‌లు మాట్లాడుతూ ఉర్దూ జర్నలిస్టులకు ఐజేయు ఎప్పుడూ అండగా ఉండి సంఘ బలోపేతానికి సహకరిస్తుందని చెప్పారు. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కమిటీలో విజేతలుగా ఐజేయు జర్నలిస్టులు విజయం సాధించడం అభినం దనీయ మన్నారు. నూతనంగా ఎన్నికైన వారుజర్నలిస్టుల సంక్షేమానికి కషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సి ల్ సభ్యులు సంగోజు రవి, మిద్దెల రంగనాథ్, యూనియన్ జిల్లా కోశాధికారి వడిచర్ల శ్రీనివాస్, వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యు లు బాలవారి విజయ్ రాజ్, ఐజేయు సభ్యులు చిన్న బాబు, జన్ను శ్యామ్, సిద్దోజు నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పర్సన్ ఇంచార్జ్జిగా డిడిఎం అజ్మీర రాజు



కేసముద్రం, జనవరి 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పాలకమండలిని ఇటీవల ప్రభుత్వం రద్దు చేసిన విషయం విధితమే. ఈ మేరకు వ్యవసాయ మార్కెట్ పర్సన్ ఇంచార్జిగా డిడిఎం అజ్మీర రాజును నియమిస్తూ బుధవారం రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేసినట్లు మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే సుఖ ప్రసవాలు



గార్ల జనవరి 17 మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ ఆసుపత్రిలోనే సుఖప్రసవాలు జరుగుతాయని స్థానిక సి హెచ్ సి వైద్యులు హనుమంత్ రావ్ తెలిపారు. మండల కేంద్రంలోని జీవించిపల్లి కి చెందిన సల్వాడి శ్రావణి కి బుధవారం సాయంత్రం ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ చేశారు. ఆమె ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అనంతరం డాక్టర్ హనుమంతరావు ఆమెకు డెలివరీ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరీక్షలు చేయించుకొని ప్రసవానికి ఆసుపత్రిలో చేరాలని సూచించారు. వైద్య సిబ్బంది కళావతి ఉమా స్టాఫ్ నర్సులు బాల గోపి స్వరూప ఆశా వర్కర్లు పుష్ప సాధికమ్మ పాల్గొన్నారు.

# పట్టభద్రుల దరఖాస్తులను విచారణ చేసి నిర్ధారించాలి

### కారణాలు లేకుండా ఏ ఒక్క దరఖాస్తు తిరస్కరించకూడదు

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి

హనుమ కొండ సూర్య ప్రతినిధి, జనవరి 17, మేజర్ న్యూస్ : ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటు కోసం దరఖాస్తు చేసుకునే పట్టభద్రులదరఖాస్తులను ఏఈఆర్వోలు పరిశీలించి విచారణ చేసి నిర్ధారించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ మహేందర్‌జీ అన్నారు. బుధవారం సాయంత్రం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో ఉమ్మడి వరంగల్ , ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పై జిల్లాలోని అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్ . తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్ల కు డిస్ట్రిక్ట్ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ ముఖ్య అతిథిగా హాజరైన్నారు. ఈ సందర్భంగా మహేందర్ జీ మాట్లాడుతూ ఫారం 18 ద్వారా గ్రాడ్యుయేట్లు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పరిధిలో డిగ్రి, డిప్లొమ, తత్సమాన విద్యార్థత కలిగిన గ్రాడ్యుయేట్లు ఓటు కోసం అఖరు గడువు ఫిబ్రవరి 6వ తేది అని గడువులోగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవా లన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కోసం ఆయా మండలాల పరిధిలోని తహశీల్దార్ కార్యాలయాల్లో పట్టభద్రులు తమ విద్యార్థత ధ్రువ పత్రాల జిరాక్స్ ప్రతులపై గెజిటెడ్ అధికారితో సంతకం చేసి అందచేయాలన్నారు. తహశీల్దార్ కార్యాలయాల్లో గ్రాడ్యుయేట్స్ అందచేసిన దరఖాస్తులను ఏఈఆర్ఓలు ఆధార్ కార్డు తో పాటు విద్యార్హత పత్రాల జిరాక్స్ లు , గెజిటెడ్ అధికారి చేత సంతకం చేయించారా లేదా అనేది పరిశీలించాలన్నారు. వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయి లో బిఎల్ఓ లతో కలిసి ఏఈఆర్వోలు విచారణ చేసి నిర్ధారించి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు.అన్లైన్‌లో కూడా దరఖాస్తులు వస్తున్నాయని



వాటిని కూడా ఒరిజనల్ సర్టిఫికెట్ల ను పరిశీలించాలన్నారు. కారణాలు లేకుండా ఏ ఒక్క దరఖాస్తు తిరస్కరించకూడదన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కోసం దరఖాస్తు కు అఖరు తేది ఫిబ్రవరి 6వ తేది అని వచ్చిన దరఖాస్తులను పరిశీలించి విచారణ చేసి ఏఈఆర్ఓలు తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఫిబ్రవరి 24వ తేదిన ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ ఉంటుందని చెప్పారు. ముసాయిదా ఓటరు జాబితా పై క్లెయిమ్ లు, అభ్యంతరాలకు సంబంధించి ఫిబ్రవరి 24వ తేది నుండి మార్చి 14వ తేది వరకు ఉంటాయన్నారు. తుది ఓటరు జాబితా ఏప్రిల్ 4వ తేదిన ఉంటుందని చెప్పారు. పరకాల ఆర్డిఓ లు ఎల్. రమేష్, కె. శ్రీనివాస్ , మాస్టర్ ట్రైనర్లు , జిల్లాలోని వివిధ మండలాల తహశీల్దార్లు , అధికారులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్ హైవేకు భూములు ఇవ్వం

### పరకాల ఆర్డిఓ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా

పరకాల, జనవరి 17, సూర్య న్యూస్: గ్రీన్ ఫీల్ హైవేకు భూము ఇవ్వమంటూ బుధవారం పరకాల ఆర్డిఓ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. నేషనల్ గ్రీన్ ఫీల్ హైవే కోసం అవార్డు ప్రకటన పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పరకాల ఆర్డి ఓ కార్యాలయం వరకు





ర్యాలీ నిర్వ హించి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గంట సమ్మి రెడ్డి మాట్లాడుతూ హైకోర్టులో, ఎన్జిఐలో కేసు ఉందని చెప్పారు. అయినా అధికారులు పట్టించుకోకుండా రైతుల దగ్గర నుండి అన్యాయంగా భూములు గుంజుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణ త్యాగానికైనా వేనుకాడబో మని గ్రీన్ ఫీల్ హైవేకు ఎట్టిపరిస్థితుల్లో భూములు ఇవ్వమన్నారు. కార్యక్ర మంలో రామచందర్రావు, సమ్మిరెడ్డి, లక్కం వేణుగోపాల్, రఘు, పెంచాల రఘు, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 17, మేజర్ న్యూస్: ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయ మైన చర్య అని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ , బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ నుండి ఏకశిలా పార్కులోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నల్ల జెండాలతో నిరసన తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జయశంకర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగావినయ్ భాస్కర్ మాట్లాడుతూ

**యావత్ తెలంగాణ వాదులపైన, తెలంగాణ ప్రజానీకంపైన దాడిగా పరిగణిస్తున్నాం**

**మాజీ ప్రభుత్వ చీఫ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

**నల్ల బ్యాడ్జీలు ధరించి నల్ల జెండాలతో నిరసన**

తెలంగాణలో తొలి దశ మలిదశ ఉద్యమ కారులను ఏకం చేసి తెలంగాణ సాధనలో స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా మేధావులను, విద్యార్థులను , విద్యావంతులను, అందరిని కూడా ఏకతాటిపైకి తీసుకు వచ్చి తెలంగాణ ప్రజలకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని పదుల నుంచి పది లక్షల వరకు గల సభలను, సమావేశాలను నిర్వహించి అందరిని చైతన్య పరిచి తెలంగాణ జాతిపితగా ఉన్నటువంటి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని కొంత మంది దుండగులు హైదరాబాద్ లోని అల్విన్ కాలనీలో ధ్వంసం చేయడం హేయమైనా చర్య అన్నారు. తెలంగాణ వ్యతిరేకులు ధ్వంసం చేస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. స్వయంగా పోలీస్ అధికారులు అక్కడ ఉన్నా కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. విగ్రహం ధ్వంసం చేస్తుంటే కనీసం వారిని ఆపలేక పోయారన్నా రు.



ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం అంటే యావత్ తెలంగాణ వాదులపై, తెలంగాణ ప్రజానీకం పైన దాడి గానే పరిగణిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని, అదే స్థలంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని పునర్ ప్రతిష్టాపన చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజుయాదవ్, మర్రి యాదవ రెడ్డి, మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.